W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

18-5-2025



DDU-GKY

| కోర్సు | కాల పరిమితి | విద్యార్హత | వయస్సు |
|---|---|---|---|
| 1. ఐటీ కస్టమర్ కేర్ | 90 రోజులు | ఎస్ ఎస్ సి పాస్ | 18-30 సం॥లు |
| 2. ఫార్మసీ ఎగ్జిక్యూటివ్ | 90 రోజులు | ఎస్ ఎస్ సి పాస్ | 18-30 సం॥లు |

విజయవంతంగా కోర్స్ పూర్తి చేసిన తర్వాత ప్రభుత్వ సర్టిఫికేట్ అందించబడుతుంది.

100% ప్లేస్మెంట్ గ్యారంటీ

దయచేసి సంప్రదించండి

Contact : 8374605708 / 7013288293



## సమస్యలపై సీపీఐ (ఎం) సమరం

- ఖమ్మం నగరపాలక సంస్థకార్యాలయం ఎదుట ధర్నా
- భారీగా హాజరైన ప్రజలు.. వేలాదిగా దరఖాస్తుల సమర్పణ
- మూడు గంటల పాటు ధర్నా.. శిబిరం నుంచి కదలని బాధితులు
- సంక్షేమం, అభివృద్ధి ఫలాల కోసం డిమాండ్
- కార్పొరేషన్ అధికారులకు సీపీఐ (ఎం) డివిజన్ కమిటీ విజ్ఞప్తి
- సమస్యలు పరిష్కరించేంత వరకూ పోరాటం : పోతినేని
- పారదర్శకంగా పథకాలు వర్తించాలి: నున్నా నాగేశ్వరరావు.

02



## జిల్లా సమగ్ర అభివృద్ధికి అన్ని రకాల రవాణా వ్యవస్థలు అవసరం


- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- నల్ల బంగారంతో రాష్ట్రానికే వెలుగులు జిమ్మిన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
- గోదావరి నదిపై నావిగేషన్ అధ్యయనం చేపట్టాలి

06

# అభివృద్ధికి సహకరించండి

## ఇక్కడ అన్ని వనరులు ఉన్నాయి

- పాల్వంచ కేంద్రంగా 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాని ఏర్పాటు చేయండి
- సీతారామ ప్రాజెక్టు నీరు ప్రతీ ఎకరాకు అందివ్వాలి
- రవాణా మెరుగుపడితే మరింత మేలు
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



పాండురంగాపురం నుండి భద్రాచలం వరకు రైలు మార్గాన్ని పొడిగించాలని, తద్వారా రామాలయానికి వచ్చే భక్తులకు ప్రయాణ సదుపాయం ఏర్పడుతుం దని, బిపిఎల్, కేటిపిఎస్, ఎన్ఎండిసి వంటి సంస్థల ఉన్నందున వారి ప్రయాణాలు కూడా సులభతరం అవుతాయని చెప్పారు. నిర్మించతలపెట్టిన ఎయిర్ పోర్టుకు సాంకేతిక సమస్య తలెత్తిందని, రన్ వే దిశమార్చి నిర్మిస్తే ఇక్కడ విమానాశ్రయం ఏర్పడుతుందని, దీని ద్వారా జిల్లా మరింత పారిశ్రామికాభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు. పాల్వంచకు చెందిన సర్వే నెంబర్లు 999,888 సమస్య పరిష్కరించాలని, అభివృద్ధికి అవి ఆటంకంగా మారాయని, తద్వారా రిజిష్టేన్లు అవుతాయని, కొనేందుకు అమ్మెందుకు ఇబ్బంది ఉండదని, ప్రజలు సువులుగా కొనుగోలు చేసుకుంటారని చెప్పారు. ఆర్టిజెన్సీ, కాంట్రాక్ట్ కార్మికులు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాన్నారు. దీంతో స్పందించిన భట్టి 15 రోజుల్లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్రి కేంద్రానికి సంబంధించి ఫీజిబు లిటీ రిపోర్టుకు పంపామని మళ్లీ 15 రోజుల్లో వచ్చి ఇక్కడి ప్రజలకు శు భవార్త చెబుతామని బదులిచ్చారు.

భద్రాద్రి కొత్తగూడెం, మహా

09



# సీపీఐ (ఎం) సమరం

- ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా
- భారీగా హాజరైన ప్రజలు.. వేలాదిగా దరఖాస్తుల సమర్పణ
- మూడు గంటల పాటు ధర్నా శిబిరం నుంచి కదలని బాధితులు
- సంక్షేమం, అభివృద్ధి ఫలాల కోసం డిమాండ్
- కార్పొరేషన్ అధికారులకు సీపీఐ (ఎం) డివిజన్ కమిటీ విజ్ఞప్తి
- సమస్యలు పరిష్కరించేంత వరకూ పోరాటం : పోతినేని
- పారదర్శకంగా పథకాలు వర్తించాలి: నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం - మహా:** సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట శనివారం చేపట్టిన ధర్నా వేలాదిగా జనం పోటెత్తారు. సమస్యలు పరిష్కరించాలని ఎర్ర జెండాలు, ప్లకార్డులతో వివిధ పథకాల దరఖాస్తుదారులు సుమారు రెండువేల మందికి పైగా కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. మొత్తం 26 కు పైగా సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన ఈ ధర్నాలో ప్రధానంగా అర్హులకు ఇండ్ల స్థలాలు, రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం (రూ.5 లక్షల లబ్ధి) వర్తింపు, కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డుల్లో సవరింపు, కొత్త పింఛన్లు, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ. 2,500, మున్నేరు ఆర్సీసీ వాల్ నిర్మాణం వేగవంతం చేయటంతో పాటు నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పరిహారం చెల్లింపు, పలు కాలనీల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం, రోడ్ల వెడల్పు, డ్రెయినేజీల నిర్మాణం, పారిశుద్ధ్య చర్యల్లో మెరుగుదల, డంపింగ్ యార్డ్ తరలింపు, ఆరు గ్యారెంటీలు అమలు చేయాలనే పలు డిమాండ్లను అధికారుల ముందు ఉంచారు. దాదాపు మూడు గంటల పాటు ఈ ధర్నా కొనసాగినా... కార్పొరేషన్ అధికారులకు వినతి పత్రం ఇచ్చేంత వరకూ ఏ ఒక్కరూ కదలకపోవడం గమనార్హం. చివరకు నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ షఫీవుల్లాఖాన్ వచ్చి దరఖాస్తులు తీసుకోవటంతో పాటు సీపీఐ (ఎం) చేసిన సర్వేలో వెలుగు చూసిన సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అక్కడక్కడా పోలీసులు జనానికి ఆటంకాలు కలిగించినా వేలాదిగా తరలిరావడం చర్చనీయాంశంగా మారింది. సమస్యల తీవ్రతకు భారీగా తరలివచ్చిన జనమే నిదర్శనం అని సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రం అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం వ్యాఖ్యానించింది.

## పోరాటాలతోనే సమస్యల పరిష్కారం: పోతినేని సుదర్శన్

ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, వివిధ పథకాల కోసం దరఖాస్తులు పెట్టడంతోనే ప్రభుత్వం కదలదని, పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో 10 ఏళ్లు సాగదీసిందని... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాల కోసం అదే ధోరణి అవలంబిస్తోందని ఆరోపించారు. యర్రా శ్రీకాంత్, యర్రా శ్రీను, తదితరుల నాయకత్వంలో సీపీఐ (ఎం) చేసిన పోరాట ఫలితంగానే అనేక కాలనీలు ఆవిర్భవించాయన్నారు. అగ్రహారం కాలనీ మొదలు దానవాయిగూడెం కాలనీ వరకు..

## ఆరు గ్యారంటీలు అమలు చేయాలి: నున్నా నాగేశ్వరరావు

గత ప్రభుత్వాన్ని తిట్టుకుంటూ పోతే సమస్యలు పరిష్కారం కావని, ఫోర్తు సిటీ, మూసీ సుందరీకరణ, అందాల పోటీలకు ఉన్న డబ్బులు ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి లేవా? అని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు ప్రశ్నించారు. రెండు రోడ్లు... నాలుగు లైట్లు పెట్టి ఖమ్మాన్ని గొప్పగా అభివృద్ధి చేశామని గత పాలకులు చెప్పుకుంటున్నారని విమర్శించారు. 2000 డబుల్ ఇండ్లు బినామీలకు కేటాయించారని ఆరోపించారు. ప్రభుత్వ పథకాలు- స్థానిక సమస్యలపై సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ సర్వే నిర్వహించి, సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు తుమ్మా విష్ణువర్ధన్ రెడ్డి, బండారు రమేష్, ఎంఏ జబ్బార్, ఎస్. నవీన్ రెడ్డి, తిరుపతిరావు, మీరా సాహెబ్, పి . రమ్య, భూక్యా శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ నాయకులు నాగుల్ మీరా, బోడపట్ల సుదర్శన్, ఉపేందర్, నాగసులోచన, వజినేపల్లి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీర్, ఖమ్మం నగర కార్పొరేటర్లు ఎర్ర గోపి, ఎల్లంపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# వ్యాపారం ఎలా సాగుతోందమ్మా..

## డిప్యూటీ సీఎం భట్టి, ఎంపీ రఘురాం రెడ్డి



**కొత్తగూడెం, మహా:** "ఎలా ఉన్నారమ్మా.. వ్యాపారం బాగా జరుగుతోందా..?" అంటూ..కొత్తగూడెం కలెక్టరేట్ లోని ఇందిరా మహిళా శక్తి కాంటీన్ నిర్వాకులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఆత్మీయంగా పలకరించి వివరాలు తెలుసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శనివారం పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు విచ్చేసిన సందర్భంగా.. కలెక్టరేట్ లోని హెలిప్యాడ్ కు చేరుకున్న డిప్యూటీ సీఎం, ఎంపీ రఘురాం రెడ్డి...కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లతో కలిసి లిఫ్ట్ సమీపంలో గల కాంటీన్ ను సందర్శించి.. లాభసాటిగా నిర్వహిస్తున్నారా..? అంటూ అడిగారు. "బాగుంది సార్.. క్యాంటీన్ బాగానే నడుస్తోంది.."అంటూ నిర్వాకులైన మహిళలు బదులివ్వగా.. సంతోషం వ్యక్తం చేశారు. ఆ తర్వాత.. డిప్యూటీ సీఎం భట్టి, ఎంపీ రఘురాం రెడ్డి అక్కడ కాఫీ సేవించి.. అధికారులతో సమావేశానికి వెళ్లారు.

# అక్రమాలు అబద్ధం



**చింతకాని, మహా:** చింతకాని మండల పరిధి లోని పందిళ్ళపల్లి (పెద్దచెరువు) మత్స్య సహకార సొసైటీలో గత 12 ఏండ్లుగా జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని శింగారపు వీరభద్రం, వీరు మల్లు, లింగం సైదులు ఆరోపించడం అబద్ధమని సోసైటీ అధ్యక్ష కార్యదర్శులు అన్నారు,పందిళ్ళ పల్లి పెద్దచెరువు సోసైటి కి అధ్యక్ష కార్యదర్శులు గా ఎంపికైన లింగగనబోయిన వెంకటేశ్వర్లు (బుజ్జి) షేక్ సైజ్. జాన్ మాట్లాడుతూ గతంలో ఏమి జరిగిందో మాకు తెలియదు మేము పందిళపల్లి పెద్ద చెరువు సొసైటీ అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికై 4 సంవత్సరాలు మాత్రమే అవుతుంది, ఈ నాలుగు సంవత్సరాల్లో సొసైటీలో ఎలాంటి అక్రమాలు గాని అక్రమ వసూళ్లు గాని చేయలేదు ,ఇలాంటి నిందా ఆరోపణలు చేసే వాళ్ళకి తగిన గుణపాఠం చెప్పాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది దమ్ముంటే సొసైటీ సభ్యులు అందరూ సమక్షంలో కూర్చొని తెలుసుకుందాం రమ్మని సవాల్ చేసిన అధ్యక్ష కార్యదర్శులు లింగంబోయిన వెంకటేశ్వర్లు (బుజ్జి )షేక్ సైజ్ జాన్ అన్నారు . ఖమ్మం నగరంలో ఉన్న ప్రెస్ క్లబ్ లో శుక్రవారం పందిళ్ళపల్లి పెద్ద చెరువు సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు మీద నింద ఆరోపణలు చేసినటువంటి వాళ్లకు మా సొసైటీలో సభ్యత్వం గాని వాళ్లు సభ్యులు గాని కాదు అని మేము తెలియజేస్తున్నాం. అస్సలు సింగారపు వీరమల్లు గానీ, లింగం సైదులు గాని, సింగారపు వీరభద్రం [illegible] ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.పందిళ్ళపల్లి (పెద్దచెరువు) మత్స్య సహకార సొసైటీలో సుమారు 149 మంది సభ్యులు ఉన్నారు. సొసైటీ అధ్యక్ష కార్యదర్శులుగా లింగబోయిన వెంకటేశ్వర్లు(బుజ్జి), షేక్ సైజాని, 9 మంది సభ్యులు ఉన్నారన్నారు. సొసైటీ 149 మంది సభ్యులలో సుమారు 48 మంది తండ్రులు చనిపోతే వారసత్వంగా వాళ్ళ కొడుకులకు సభ్యత్వం పేరుతో మేము డబ్బులు తీసుకోకుండా వాళ్ళ తండ్రులు పేరు తో సంఘం తీర్మానం చేసి సభ్యుల సమక్షంలో వాళ్ళను తీసుకోవడం జరిగిందని మత్స్య సొసైటీ అధ్యక్షుడు లింగనబోయిన వెంకటేశ్వర్లు ( బుజ్జి) తెలియజేశారు. పందిళ్ళపల్లి పెద్ద చెరువు మత్స్య సొసైటీ కి సంబంధం లేని వ్యక్తులు సొసైటీని ఇచ్చిన్నం చేయడానికి గత 2 సంవత్సరాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు ఆరోపించారు. ఆవేదన వ్యక్తం చేశారు.వారసత్వ సభ్యత్వం పేరుతో నాలుగైదు లక్షలు, అదేవిధంగా కొత్త సభ్యుల పేరుతో 50 మంది దగ్గర రూ.50 వేల రూపాయలను పందిళ్ళపల్లి మత్స్య శాఖ సహకార సొసైటీ, మత్స్యశాఖ ఏడి సహకారంతోనే ఈ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పందిల్లపల్లి చెరువు విషయంలో సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు గానీ ఏడికి గాని ఎలాంటి సంబంధాలు లేవని సొసైటీ సభ్యులు తెలియజేసారు.

# పశువుల అక్రమ రవాణా జరిగితే సమాచారం ఇవ్వండి

**ఖమ్మం - మహా:** పశువుల అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం వుంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఏ సంస్థలు/ కార్యకర్తలు/ఇతరులు ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి వాహనాలను స్వయంగా అడ్డుకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ఇప్పటికే ఏడు చెక్ పోస్టుల ద్వారా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరిగిందని, చట్టవిరుద్ధంగా ఆవులు, దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించామని తెలిపారు. పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు స్పష్టం చేశారు. అక్రమ రవాణాని యంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారివాహనాలు సీజ్ చేస్తారని పెర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకునేలా అవసరమైన చోట్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.





# సౌకర్యవంతంగా వీధి వ్యాపారుల ప్రాంగణం తీర్చిదిద్దాలి

- కొనుగోలుదారుల రద్దీ దృష్ట్యా మరిన్ని వసతులు ఏర్పాటు
- నిర్ణీత గడువులోగా వీధి వ్యాపారుల ప్రాంగణం అభివృద్ధి పనులు పూర్తి చేయాలి
- ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మార్కెట్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం,మహా:** మౌళిక వసతుల కల్పనలో రాజీపడకుండా ప్రజలకు ఆసౌకర్యం కలగకుండా వీధి వ్యాపారుల ప్రాంగణం అనువుగా ఉండే విధంగా అభివృద్ధి పనులు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూరగాయలు అమ్మే షెడ్డ్ లు, స్టాల్స్, చూస్తూ ప్రాంగణం మొత్తం కలియతిరుగుతూ వ్యాపారులతో ముచ్చటించారు. మార్చి 12న కలెక్టర్, వీధి వ్యాపారాల ప్రాంగణం ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా కూరగాయల వ్యాపారులు తమకు సరిపడా షెడ్లు లేవని, కొంతమంది వ్యాపారులు పట్టాలు కట్టి వ్యాపారం చేసుకుంటున్నామని , లైటింగ్ విద్యుత్ స్విచ్ బోర్డు ఏర్పాటు చేయాలని, వర్షాలు పడితే ప్రాంగణం బురదతో నీళ్లు నిలిచిపోతాయని, వ్యాపారులకు రెండు టాయిలెట్ కావాలని సమస్యలను కలెక్టర్ దృష్టి తీసుకువచ్చారు. క్షుణ్ణంగా సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ తక్షణమే స్పందించి, సమస్యలకు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి యుద్ధప్రతిపాదన పనులు మొదలు పెట్టారు. వీధి వ్యాపార ప్రాంగణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు మార్కెట్ మధ్య వరుసలో ఏర్పాటు చేస్తున్న రెండు షెడ్ లు, వర్షం నీరు పోయే విధానం, టాయిలెట్ నిర్మాణ పనులను మున్సిపల్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. నిర్ణీత గడువులోగా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని, అభివృద్ధి లో ఎక్కడ రాజీ పడకుండా ప్లాన్ ప్రకారం పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. నిర్మాణ పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. మార్కెట్ వ్యాపారులు, కొనుగోలుదారులకు సౌకర్యవంతంగా ఉండేలా కావాలసిన అభివృద్ధి పనులు చేపట్టామని, వీటిని సైతం త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేసి



అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే చెత్త, కూరగాయల వ్యర్థాలు ఉండకుండా జాగ్రత్తలు, నియమాలు తీసుకొని మార్కెట్ శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. వీధి వ్యాపారుల ప్రాగణంలో దుర్వాసన రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రతి అంశాన్ని యంత్రాంగం మాత్రమే చేయాలని ఆశించకుండా ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని అన్నారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కల్గించకుండా వారికి నమ్మకం పెంచేలాగా మర్యాదతో వ్యాపారం చేయాలని వ్యాపారులకు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, సంబందిత అధికారులు తదితరులు ఉన్నారు.

# ఐసిడిఎస్ తాం వసూళ్ల పర్వం

- పలుమార్లు వసూలు చేసి ఇవ్వని ఎడల అంగన్వాడి సెంటర్లు
- ఎలా నిర్వహిస్తారో చూస్తానని బెదిరించినట్లు ఆరోపించారు
- కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన అంగన్వాడి టీచర్

టేకులపల్లి - మహా: టేకులపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి కె. మంగతారా, అక్రమంగా వసూళ్లకు పాల్పడి అంగన్వాడి టీచర్లకు బెదిరించినట్లుగా టేకులపల్లి మండల హెడ్ కోటర్ అంగనవాడి టీచర్ కుంజ భద్రమ్మ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. టేకులపల్లి -2 టీచర్ గా గా పనిచేస్తున్న కుంజ బద్రమ్మ ఏప్రిల్ నెలలో ఆమె వ్యక్తిగత ఖాతాలో సెంట్రల్ గవర్నమెంట్ పోషణ అభియాన్ 2.0 లో భాగంగా ప్రోగ్రాం చేసినందుకుగాను 6000 రూపాయలు అంగన్వాడి కేంద్రం సక్రమంగా నిర్వహించినందుకు 6 వేలు మొత్తం 12,000 జమ చేశారు ఈ డబ్బులు నుంచి 2000 ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేసి టీచర్లను ఒత్తిడి చేశారని మీరు ఇవ్వని ఎడల సిడిపిఓ మేడం కే మంగతార మిమ్మల్ని ఎలా ఏం చేయాలో అదే చేస్తుందని చెప్పమన్నారని సూపర్వైజర్ కే అనురాధ హెచ్చరించారు అందువల్ల టీచర్లు భయభ్రాంతులకు గురైన మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ టీచర్లు మొత్తం 228 మంది 2000 చొప్పున 456000 సూపర్వైజర్ ద్వారా సిడిపిఓ కు ఇవ్వడం జరిగిందన్నారు అదేవిధంగా గతంలో కూడా ప్రతి అంగన్వాడి టీచర్ దగ్గరకు 500 రూపాయలు వసూలు చేశారని మరోసారి వెయ్యి రూపాయలు చొప్పున వసూలు చేసి అక్రమంగా పాల్గొంటారని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు రూపంలో అందించారు డబ్బులు ఇవ్వకపోతే అంగన్వాడి సెంటర్లు ఎలా నడుపుతారో చూస్తానని బెదిరించాలని అంగన్వాడి టీచర్లు తెలిపారు

### సిడిపిఓ కే మంగతార వివరణ...

అంగన్వాడీ టీచర్ కుంజభద్రమ్మ నాపై చేసిన ఆరోపణలని అవాస్తవమని గతంలో కుంజభద్రమ్మకు అంగన్వాడి ఆయమ్మకు వచ్చిన విభేదాలను పలుమార్లు నేనే పరిష్కరించాలని ఆమెకు సహాయం చేశానని నాపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు





## జూన్ 6 నుంచి 19 వరకూ

# బడిబాట

ఖమ్మం - మహా: విద్యార్థులలో ఆసక్తి రేకెత్తించి, పాఠశాలల వైపు వారి అడుగులను మళ్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "బడిబాట" కార్యక్రమం జూన్ 6వ తేదీ నుంచి 19వ తేదీ వరకు శాస్త్రీయంగా సాగనుంది. విద్యా రంగాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో, ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్యా దశల వరకు విద్యార్థుల అవసరాలు, మౌలిక సదుపాయాలు, తల్లిదండ్రుల భాగస్వామ్యం, సామాజిక పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని దశలవారీగా రూపొందించారు. ప్రతి రోజూ ఒక నిర్దిష్ట కార్యక్రమం నిర్వహించి, గ్రామ స్థాయిలో సమగ్ర విద్యా వాతావరణం ఏర్పడేలా చర్యలు చేపడుతున్నారు. సదరు షెడ్యూలు ప్రకారం ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాల పట్ల విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, కమిటీల సమన్వయంతో సమర్థమైన అమలుకు రంగం సిద్ధమైంది.

### జూన్ 6: గ్రామ సభతో బడిబాట

బడిబాట కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో ప్రారంభించేందుకు జూన్ 6న గ్రామసభలు నిర్వహించాల్సి ఉంటుంది. గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, స్థానిక సంఘాల ప్రతినిధుల సమక్షంలో ఈ సభల ద్వారా బడిబాటకు మద్దతు కూడగట్టాలని సూచించారు. వి ద్యా పట్ల అవగాహన పెంపొందించడమే లక్ష్యం.

### జూన్ 7: ఇంటింటి పర్యటన

ఈరోజు ప్రతి ఇంటిని సందర్శించి స్కూల్కు రాని పిల్లలను గుర్తించాలి. డ్రాప్ఔట్ లిస్టును సిద్ధం చేసి వారికి పునఃచేరిక కోసం కసరత్తు చేయాల్సి ఉంటుంది. గ్రామ, వార్డు వలంటీర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

### జూన్ 8-10: ఇంటింటి ప్రచారం

మూడు రోజుల పాటు కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించి విద్యావిముఖత తగ్గించేలా చర్యలు తీసుకోవాలి. అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, డ్రాప్ఔట్ పిల్లలు, ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించి, అవసరమైన వారికి సముచితమైన భవిత కేంద్రాల్లో చేరిక కల్పించాలి.

### జూన్ 11: కార్యక్రమాల సమీక్ష

జూన్ 6 నుండి 10వరకు నిర్వహించిన అన్ని కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించాలి. మండల విద్యాధికారులు, క్లస్టర్ కోఆర్డినేటర్లు, ప్రధానోపాధ్యాయులు ఈ సమీక్షలో పాల్గొనాల్సి ఉంటుంది. లోపాలు, విజయాలను విశ్లేషించి తదుపరి కార్యాచరణ రూపొందించాలి.

### జూన్ 12: 'అమ్మ ఆదర్శ పాఠశాల'

ఈరోజు 'అమ్మ ఆదర్శ పాఠశాల'ల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధుల చేత ప్రారంభించాలి. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫార్ములు పంపిణీ చేయాలి. విద్యార్థుల నవశాఖలను ప్రస్ఫుటితం చేసే ఈ కార్యక్రమం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

### జూన్ 13: సామూహిక అక్షరాభ్యాసం

పిల్లల్లో చదువుపట్ల ఆసక్తిని పెంపొం దించేందుకు జూన్ 13న సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించాలి. బాలల సభల ద్వారా వారిలో నైపుణ్యాలు, భావ వ్యక్తీకరణ సామర్థ్యం పెంపొందించే అవకాశం కల్పించాలి.

### జూన్ 16: ఎఫ్ఎల్ఎన్, లిప్ దినోత్సవం

ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీ , లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్ , లక్ష్యాలను ప్రజలతో పంచుకోవడం ద్వారా విద్యా మౌలికతపై అవగాహన పెంపొందించేందుకు ఈ దినోత్సవాన్ని జరపాలి.

### జూన్ 17: విలీన విద్యా దినోత్సవం

వికలాంగ బాలబాలికలకు విలీన విద్యా అవకాశాలను అందించడంతో పాటు బాలికల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టే విధంగా ఈ రోజు కార్యక్రమాలు సాగాలి. సమాజంలో బాలికల హక్కులను బలపరచేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి.

### జూన్ 18: డిజిటల్ తరగతుల అవగాహన

డిజిటలీకరణ ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించాలి. తరగతి గదుల డిజిటలీకరణ వల్ల విద్యాలోకంలో వచ్చే మార్పులను పాఠశాలల వద్ద అందరికీ తెలియజేయాలి. మొక్కలు నాటుతూ, పర్యావరణ అనుబంధాన్ని విద్యార్థులకు బోధించాలి.

### జూన్ 19: బడిబాట ముగింపు - క్రీడా పోటీలు

బడిబాట కార్యక్రమానికి ముగింపు ఘట్టంగా విద్యార్థుల క్రీడాపోటీలు నిర్వహించాలి. విద్యార్థుల మధ్య స్నేహ భావన, ఆరోగ్యవంతమైన పోటీ స్ఫూర్తి పెంపొందించేలా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాల్సి ఉంటుంది.



# జిల్లా సమగ్ర అభివృద్ధికి అన్ని రకాల రవాణా వ్యవస్థలు అవసరం

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- నల్ల బంగారంతో రాష్ట్రానికే వెలుగులు జిమ్మిన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
- గిరిజన జిల్లాను అభివృద్ధిలో నవ కాంతులతో ముందుకు తీసుకువెళ్తాం
- గోదావరి నదిపై నావిగేషన్ అధ్యయనం చేపట్టాలి

**భద్రాద్రి కొత్తగూడెం, మే 17 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధికి రోడ్డు, రైల్వే, ఎయిర్ మరియు జల రవాణా వ్యవస్థలు అవసరమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పలు విద్యుత్ ఉప కేంద్రాలు మరియు కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ గిరిజన ప్రాంతం మరియు దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామాలయం అభివృద్ధికి రామాలయం చుట్టూ జాతీయ రహదారులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కొత్తగూడెం నుండి కౌతాలంపూర్, కొత్తగూడెం నుండి హైదరాబాద్ వయా ఇల్లందు రహదారుల నిర్మాణం జరుగుతుందని అలాగే పోలవరం, సమ్మక్క సారక్క, అన్నారం, సుందెల్ల మరియు కాళేశ్వరం రిజర్వాయర్లు పూర్తి అయినవి కాబట్టి నావిగేషన్ అధ్యాయనం చేపట్టి జల రవాణా కు ప్రణాళికలు చేపట్టాలని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు ని కోరారు. జిల్లాలో ఎయిర్పోర్ట్ కోసం గతంలో సూచించిన స్థలం ఎయిర్పోర్ట్ ఆఫ్ ఇండియా కొన్ని కారణాల వలన అనుమతులు లభించలేదని, ఎయిర్పోర్ట్ నిర్మాణం కొరకు త్వరలోనే మళ్లీ అధ్యయనం చేపడతామని తెలిపారు. గిరిజన జిల్లా అయినటువంటి జిల్లాలో నల్ల బంగారంతో రాష్ట్రానికే వెలుగులు జిమ్మిన జిల్లా లో అభివృద్ధి ఆగకుండా మారిన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రజలకి ఏది అవసరమో వాటిని అందించడంలో ప్రభుత్వం ముందు ఉంటుందని మంత్రి తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ సంబంధించి అన్ని నియోజకవర్గాల్లో శాసనసభ్యులు తమ పరిధిలో కెనాల్ నిర్మాణానికి భూమి సేకరణకు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్థికపరమైన కష్టాలు ఉన్నప్పటికీ భవిష్యత్తులో ఆదాయాన్ని పెంచుకొని ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా ఉండే విధంగా అభివృద్ధి చేస్తూ ఈ గిరిజన జిల్లాను నవ కాంతులతో మెరిసే విధంగా అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్లడమే మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని రైతులు, రైతు కూలీలు, కార్మికులు మరియు ఉద్యోగులు వారి అభివృద్ధికి మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్కు ఎటువంటి లోటు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గానికి మూడు నుంచి 6 విద్యుత్ ఉప కేంద్రాలు నిర్మించడమే లక్ష్యంగా ఈరోజు జిల్లాలో ఈ శంకుస్థాపనలు చేపట్టమని మంత్రి తెలిపారు. పామాయిల్ తోటలకు లోవెల్టేజీ సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. అడవి స్థానంలో ఆయిల్ ఫామ్ సాగు చేపడుతున్నారని జిల్లా కలెక్టర్ ప్రోత్సాహంతో గిరిజనులు పోడు భూమిలో ఎక్కడైతే నీటి సౌకర్యం లేదో అక్కడ వెదురు పెంపకం ద్వారా ఆదాయం గడించి గిరిజనులు ఆర్థిక అభివృద్ధి చెందుతున్నారని అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగులో అంతర్పంటగా మునగ సాగు చేపడుతూ కలెక్టర్ సారధ్యంలో రైతులు అభివృద్ధి చెందుతున్నారు అన్నారు. ఒక మాట చెప్పగానే దానిపై అధ్యయనం చేసి, పరిశీలించి దానికి కావలసిన అన్ని ప్రణాళికలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించి అనుమతులు తీసుకుంటున్న డైనమిక్ కలెక్టర్ ఉండటం ఈ గిరిజన ప్రాంతం అదృష్టం అని మంత్రి కొనియాడారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కొరకు జిల్లా కలెక్టర్ ప్రతిపాదించిన వెంటనే ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని ప్రపంచవ్యాప్తంగా మన జిల్లా విద్యార్థులు రాణిస్తారని మంత్రి ఆకాంక్షించారు. త్వరలోనే ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.





# బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డ యూత్ కాంగ్రెస్

**మహా భద్రాచలం:** రాహుల్ గాంధీ పై అక్రమంగా కేసులు నమోదు చేయడం పై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పై యూత్ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎన్డీఏ కూటమి బీహార్లో రాహుల్ గాంధీ పర్యటనను అడ్డుకొని రాహుల్ గాంధీ పై కేసు పెట్టి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం పై నిరసన వ్యక్తం చేశారు.ప్రధాని నరేంద్ర మోడీ, నితీష్ కుమార్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, బీహార్ దర్భాంగాలో అంబేద్కర్ వసతిగృహంలో దళిత విద్యార్థులను కలవడానికి వెళ్తున్న రాహుల్ గాంధీని అడుగడుగునా అడ్డుకోవడం ఎన్ డి ఏ చేతగాని తనం అని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ తప్పుడు కేసులు పెట్టి ఎన్డీఏ పాలిత రాష్ట్రాలలో ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పై పెట్టిన తప్పుడు కేసులను తక్షణమే కొట్టి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడారి ప్రదీప్,జిల్లా జనరల్ సెక్రటరీ సుధీర్ కుమార్,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చింతిరాల అరుణ్ రాజ్, దుమ్ముగూడెం మండలం అధ్యక్షులు సిద్ది ప్రవీణ్ చర్ల మండల అధ్యక్షులు జితేంద్ర, టౌన్ వైస్ ప్రెసిడెంట్ అనిల్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ మణికంఠ, నాగరాజు,సాయి, సాంఘి, గొడుగు సాయి,ఎం బి రాజు, సాయి భార్గవ్,రేవంత్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ అడ్మిషన్స్ బ్రోచర్

**ఆవిష్కరించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**భద్రాద్రి కొత్తగూడెం, మే 17 (మహా):** మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ అడ్మిషన్స్ బ్రోచర్ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐ డి ఓ సి కార్యాలయంలో పోస్టర్ను ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా అడ్మిషన్స్ అన్ని సక్రమంగా ఫిల్ చేయాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని స్కూళ్లలో ఉన్నటువంటి సమస్యలను నా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే మీ సమస్యలను పరిష్కరించుటకు ప్రత్యేకమైన ప్రణాళికను తయారుచేసి మీ సమస్యలు పరిష్కరించగలరని విద్యార్థుల యొక్క విద్య గురించి టీచర్స్ అందరు కూడా శక్తి వంచన లేకుండా కష్టపడి విద్యార్థుల యొక్క భవిష్యత్తుని తీర్చిదిద్దాలని తీర్చిదిద్దాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీమతి విద్యా చందన అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్, సిపిఓ, ఆర్ ఎల్ సి జిల్లాలో ఉన్నటువంటి అందరు పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్సు మరియు ప్రైవేట్ బిల్డింగ్ ఓనర్స్ హాజరయ్యారు.

మహా పత్రిక
ANN తెలుగు

# రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి ఏ రాష్ట్రానికి లేదు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**భద్రాద్రి కొత్తగూడెం, మే 17 (మహా):** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి ఈ దేశంలో ఏ రాష్ట్రానికి లేదని భట్టి అన్నారు. శనివారం ఆయన కొత్తగూడెం జిల్లాలో పలు విద్యుత్ సబ్స్టేషన్లకు, పాల్వంచలో హై లెవెల్ బ్రిడ్జి పండ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం కలెక్టరేట్లో ప్రసంగించారు.పదేళ్లు ఫామ్ హౌస్ లో పడుకొని, ప్రజల సొమ్ము దుబారా చేసి ప్రస్తుతం రాష్ట్ర ఎదుగుదల చూడలేక అడ్డగోలుగా మాట్లాడే వారికి అభివృద్ధి తోనే సమాధానం చెబుతామని బట్టీ స్పష్టం చేశారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతికేలా, అడవి నష్టపోకుండా ఉండేలా ఇందిరా సౌర జలవికాసాన్ని ప్రారంభిస్తున్నామని, గిరిజనులపై ఒక్క రూపాయి భారం లేకుండా ఈ పథకం కోసం 12,500 కోట్లు ఖర్చు చేయబోతున్నామని భట్టి తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే లేనంత విద్యుత్ డిమాండ్ వచ్చినప్పటికీ, చిన్న అంతరాయం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రికార్డు స్థాయిలో విద్యుత్ సరఫరా చేశామని, ఈ రాష్ట్రంలో కరెంటు తెచ్చిందే కాంగ్రెస్ కెసిఆర్ తెచ్చింది లేదు ..ఇచ్చింది లేదని భట్టి విమర్శించారు.ప్రాజెక్టుల నుంచి సాగునీటి కాలువలకు భూ సేకరణ చేస్తామని, కాలువలు లేకుండా ప్రాజెక్టులు కట్టిన వృధా అని భట్టి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పక్కా ప్రణాళికతో ముందుకు పోతోందని, గోదావరి నదిపై నావిగేషన్ కు అధ్యయనం చేయిస్తామని డిప్యూటీ సీఎం భట్టి హామీనిచ్చారు. రాష్ట్రంలో సాఫ్ట్వేర్, ఫార్మా, విద్యుత్తు, హెల్త్, హౌసింగ్ వంటి పరిశ్రమలతో పాటు సంక్షేమ పథకాలతో రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. పదేళ్లు ప్రజల సొమ్ము దుబారా చేసి ఇంట్లో పడుకున్న వారు, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఎదుగుదలను చూసి ఓర్వలేక అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, వారందరికీ అభివృద్ధి తోనే సమాధానం చెబుతామని డిప్యూటీ సీఎం అన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతికేలా, అడవి నీ కాపాడుకునేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని తీసుకువస్తున్నామని తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఆదిలాబాద్ నుంచి భద్రాచలం వరకు అలాగే కృష్ణ పరివాహక ప్రాంతంలోని గిరిజనులకు ప్రతి మూడు నెలలు, ఆరు నెలలకు ఆదాయం వచ్చేలా ఇందిరా గిరి జిల్లా వికాసం పథకాన్ని రూపొందించాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే బోర్లు వేయించి సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించి, డ్రిప్పు, స్ప్రింక్లర్లను ఏర్పాటుచేసి ఉద్యాన శాఖ ద్వారా అవకాడో, వెదురువంటి పంటలు సాగు చేయిస్తామని భట్టి అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ఈ పథకాన్ని ప్రారంభించబోతున్నాం గిరిజనులపై ఒక్క రూపాయి భారం పడకుండా 12,500 కోట్లు ఖర్చు చేయబోతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. 2023 -24లో రాష్ట్రంలో 15వేల మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ ఉండగా గత పాలకులు అది కూడా సక్రమంగా చేయలేకపోయారని అన్నారు. రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి ఈ మార్చిలో 17,162 మెగావాట్ల పిక్ డిమాండ్ వచ్చినప్పటికీ చిన్న అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశామని డిప్యూటీ సీఎం వివరించారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఈ విద్యుత్ డిమాండ్ ఏర్పడలేదు అన్నారు. థర్మల్ పవర్ తో పాటు హోస్టల్లో అందుబాటులో ఉన్న సోలార్, హైడల్, విండ్ పవర్ను వినియోగంలోకి తీసుకురానున్నట్టు అన్నట్టు తెలిపారు. 20,000 మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికల రూపొందించుకొని ముందుకు పోతుందని తెలిపారు. ఈ రాష్ట్రంలో కరెంటు తెచ్చింది కాంగ్రెస్ ఇచ్చింది కాంగ్రెస్ మాత్రమే.. కెసిఆర్ పరిపాలనలో ఆయన తెచ్చింది లేదు ఇచ్చింది లేదు అన్నారు. సీతారామ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత ప్రాజెక్టుగా ముందుకు తీసుకుపోతున్నామని తెలిపారు. ప్రాజెక్టు కాలువలకు కావలసిన భూసేకరణ చేపట్టాలని అందుకు అవసరమైన నిధులను విడుదల చేస్తామన్నారు. ప్రాజెక్టులు నిర్మించి సాగునీటి కాలువలు నిర్మించకపోవడంతో ఉపయోగ ఉండదని, బ్యారేజీలు, రిజర్వాయర్లు కట్టి వదిలేస్తే సముద్రం లో నీళ్లు ఉన్నట్టే కానీ ఉపయోగం ఉండదు అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో ఏ ప్రాజెక్టు నుంచి ఒక్క ఎకరాకు సాగునీరు ఇవ్వలేదని, లక్ష కోట్లు ఖర్చు చేసిన కాళేశ్వరం నుంచి కూడా ఒక ఎకరం సాగునీరు అందలేదు అన్నారు. డిండి, ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టులను గుర్తించి ప్రాధాన్యత అక్రమంలో పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. కేంద్ర నుంచి రాష్ట్రానికి రావలసిన నిధులు, అభివృద్ధి పనుల గురించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఢిల్లీలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రానికి చెందిన ఎంపీలంతా కలిసి కేంద్ర మంత్రులతో సంప్రదింపులు జరుపుతారని, ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంత్రులు కూడా ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులు అధికారులను కలుస్తారని వివరించారు. మన రాష్ట్ర ఎంపీలకు కావలసిన పూర్తి సమాచారం అందించాం, వారు చక్కగా పనిచేస్తున్నారని కితాబు ఇచ్చారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ సమగ్ర ప్రణాళికలతో ముందుకు పోతుంది అన్నారు. రాష్ట్రంలోని అనేక జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామని, రీజినల్ రింగ్ రోడ్డుకు ఔటర్ రింగ్ రోడ్డుకు మధ్య ఫార్మా, అగ్రికల్చర్, హౌసింగ్ వంటి పలు రకాల క్లస్టర్లను నిర్మించబోతున్నట్టు తెలిపారు. రాష్ట్రానికి సి పోర్టు లేదు రోడ్డు మార్గం ద్వారానే రవాణా జరుగుతుంది. రాష్ట్రంలో గోదావరి నదిపై రవాణాకు ఉన్న అవకాశాలనుపై అధ్యయనం చేయిస్తామని, అవకాశం ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు క్యాబినెట్ సృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకుంటానని డిప్యూటీ సీఎం తెలిపారు. ముందుగా నావిగేషన్ పై సమగ్ర అధ్యయనం జరిగేలా చూస్తానని తెలిపారు. అన్ని వర్గాల పిల్లలకు ఉచితంగా ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని, మొదటి దశలోనే 104 నియోజకవర్గాల్లో ఈ పాఠశాలల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి టెండర్ల ప్రక్రియ ప్రారంభించాం అన్నారు. ఒక్కో పాఠశాలకు 200 కోట్లు ఖర్చు చేస్తున్నామని సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో ఆధునిక పద్ధతుల్లో ఈ పాఠశాలల నిర్మాణం జరుగుతుంది అన్నారు.






మహా పత్రిక



## వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి కుంటు పడకుండా

# ముందస్తు చర్యలు తీసుకోవాలి

- రోజుకు 2.2 లక్షల టన్నులబొగ్గు ఉత్పత్తి, 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలి
- చైర్మన్ మరియు ఎండీ బలరాం



**భద్రాద్రి కొత్తగూడెం, మే 17 (మహా):** వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా కుంటుపడకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరాం అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లను కోరారు. శనివారం ఆయన కొత్తగూడెం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, డైరెక్టర్లతో ఉత్పత్తి పై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ఓపెన్ కాస్ట్ క్వారీలలో నీరు నిలిచి బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడే అవకాశం ఉన్నందువల్ల ముందస్తుగా సంపులలోని నీటిని తొలగించడం కోసం తగినన్ని మోటారు పంపులను సమకూర్చుకొని సంసిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గనులవారీగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. రోజుకు కనీసం 2.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్ ఈ అండ్ ఎం. డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ మరియు పా కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్ డి. ఎం సుభాని, డైరెక్టర్ సి పి పి మనోహర్ , జి.ఎం మార్కెటింగ్ ఎన్. వి రాజశేఖర్ రావు లతో పాటు అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ లోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడిగా మందపల్లి

### నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న టీడిపి పార్టీ నాయకులు..



అధ్యక్షుడు మందపల్లి కోటేశ్వరరావు



ప్రధానకార్యదర్శి రామనాధం



తెలుగు యువత అధ్యక్షుడు ఉదయ్

**కూసుమంచి, మే 17, మే:** కూసుమంచి మండలం టీడీపీ పార్టీ నూతన కమిటీని ఆ పార్టీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడిగా కేశ్వాపురం గ్రామానికి చెందిన మందపల్లి కోటేశ్వరరావు వరుసగా రెండవ సారి మండల పార్టీకి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ లో భాగంగా, రాష్ట్ర పార్టీ, జిల్లా పార్టీ ఆదేశానుసారం కూసుమంచి మండల సర్వ సభ్య సమావేశం కూసుమంచి మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాలేరు నియోజకవర్గ పరిశీలకులు మల్లెంపాటి అప్పారావు, నియోజకవర్గ ఇన్చార్జి కొండబాల కరుణాకర్ పాల్గొని మండల కమిటీ ఎన్నికల విధివిధానాలను కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు. ఈ సమావేశం మండల కన్వీనర్ మందపల్లి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగినది మండల కమిటీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా అన్ని గ్రామాల నుంచి గ్రామ కమిటీల అభిప్రాయం తీసుకోవటం జరిగింది. మండలం లోని వివిధ స్థాయిల నాయకులు, కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గడిపూడి వెంకటేశ్వర్లు , మల్లెంపాటి లహరిన్, మద్దినేని శ్రీనివాస్, గోపె వెంకన్న, మల్లెబోయిన పిచ్చయ్య, గోవిందు ఎల్లయ్య, నలగాటి రామనాదం, వేముల శ్రీనివాస్, ఎడవల్లి వీరన్న,ఎస్ కె. దస్తగిరి, ఉప్పల ఉదయ్, పెంద్ర రమేష్, దారా సుదర్శన్, లగిశెట్టి వీరబాబు, నెల్లూరి సురేష్, అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. టీడీపీ కూసుమంచి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా మందపల్లి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గా కూసుమంచి గ్రామానికి చెందిన నలగాటి రామనాధం, తెలుగు యువత కమిటీ అధ్యక్షుడిగా రాజుపేట గ్రామానికి చెందిన ఉప్పల ఉదయ్, ఉపాధ్యక్షుడు ఆడపా శివ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా గోవిందు ఎల్లయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో కమిటీలో బాధ్యతలను ఇచ్చినందుకు రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

## ఏకలవ్య కళాశాలలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల అహ్వానం

**కారేపల్లి, మహా:** ఏకలవ్య మోడల్ స్కూల్‌లో ఇంటర్‌లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్ కొరకు దరఖాస్తులు కొరుతున్నట్లు సింగరేణి ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల పరిధిలోని 8 ఏకలవ్య స్కూళ్లలో 302 ఖాళీలను స్పాట్ అడ్మిషన్ ద్వారా భర్తీ చేయటం జరుగుతుందన్నారు. సింగరేణి ఏకలవ్య కో ఎడ్యుకేషన్ స్కూల్‌లో ఎంపీసీలో బాలికల విభాగంలో నాల్గు, బైపీసీలో బాలుర విభాగంలో ఐదు, సీఈసీ గ్రూపులో బాలురు 9 సీట్లు, బాలికలకు 15 సీట్లు మొత్తం 33 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఖాళీ సీట్లకు ఈనెల 24 వ తేదివరకు అన్ని ఏకలవ్య స్కూళ్లలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అన్ని సీట్లు ఎస్టీ అభ్యర్డులతో నింపటం జరుగుతుందన్నారు. ఎంపిక మెరిట్ ఆధారంగా జరుగుతుందని, కౌన్సిలింగ్ ను ఈనెల 26నవ తేదిన చర్ల ఏకలవ్య స్కూల్‌లో జరుగుతుందని తెలిపారు. ఆసక్తిగల ఎస్టీ విద్యార్ధులు జన్మదృవీకరణ, టీసీ, ఎస్ఎస్‌సీ మోమో, స్టడీ కండక్ట్, కులం, ఆదాయ దృవీకరణ పత్రాలతో పాటు ఆధార్ కార్డు నకళ్లతో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు·



# వనరులు ఉన్నాయి.. అభివృద్ధికి సహకరించండి

- కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు
- పాల్వంచ కేంద్రంగా 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాని ఏర్పాటు చేయండి
- సీతారామ ప్రాజెక్టు నీరు ప్రతీ ఎకరాకు అందివ్వాలి
- రవాణా మెరుగుపడితే మరింత మేలు



**భద్రాద్రి కొత్తగూడెం, మే 17 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన జిల్లా, ఇక్కడ అన్ని రకాల వనరులు ఉన్నాయి, ప్రభుత్వ పెద్దలు దృష్టి సారించి అభివృద్ధికి సహకరించాలని శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన సందర్భంగా ఐడిఓసిలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ ఏ మాట్లాడారు. గిరిజన జిల్లా కొత్తగూడెంలో నదీ జలాలలో పాటు, బొగ్గుగనులు, ఇతర వనరులు పుష్కలంగా ఉన్నాయని, వీటిని ఆధారంగా చేసుకుని జిల్లా సమగ్రాభివృద్ధికి సహకరించాలన్నారు. గోదావరి నదీ జలాలను మళ్లించేందుకు చేపట్టిన సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని ప్రతీ ఎకరాకు నీరదించాలని కోరారు. కొత్తగూడెం కేంద్రంలో 800 మెగా వాట్ల విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఎన్ఎండిసికి ఉత్పత్తి ఆగి చివరి దశకు చేరుకుందని, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి దాని పునర్జీవానికి సహకారం అందించాలని, ఎన్ఎండిసికి చెందిన 500 ఎకరాల భూమి ఉందని, ఉత్పత్తి ప్రారంభించాలని అన్నారు. దీనితో మరింత అభివృద్ధిచేసేందుకు వీలుంటుందన్నారు. పాండురంగాపురం నుండి భద్రాచలం వరకు రైలు మార్గాన్ని పొడిగించాలని, తద్వారా రామాలయానికి వచ్చే భక్తులకు ప్రయాణ సదుపాయం ఏర్పడుతుందని, బిపిఎల్, కేటిపిఎస్, ఎన్ఎండిసి వంటి సంస్థల ఉన్నందున వారి ప్రయాణాలు కూడా సులభతరం అవుతాయని చెప్పారు. నిర్మించతలపెట్టిన ఎయిర్ పోర్టుకు సాంకేతిక సమస్య తలెత్తిందని, రన్ వే దిశమార్చి నిర్మిస్తే ఇక్కడ విమానాశ్రయం ఏర్పడుతుందని, దీని ద్వారా జిల్లా మరింత పారిశ్రామికాభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. పాల్వంచకు చెందిన సర్వే నెంబర్లు 999,888 సమస్య పరిష్కరించాలని, అభివృద్ధికి అవి ఆటంకంగా మారాయని, తద్వారా రిజిష్టేషన్లు అవుతాయని, కొనేందుకు అమ్మేందుకు ఇబ్బంది ఉండదని, ప్రజలు సువులుగా కొనుగోలు చేసుకుంటారని చెప్పారు. ఆర్టిజెన్సీ, కాంట్రాక్ట్ కార్మికులు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాన్నారు. దీంతో స్పందించిన భట్టి 15 రోజుల్లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్రి కేంద్రానికి సంబంధించి ఫీజిబులిటీ రిపోర్టుకు పంపామని మళ్లీ 15 రోజుల్లో వచ్చి ఇక్కడి ప్రజలకు శుభవార్త చెబుతామని బదులిచ్చారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలను కూనంనేని సమక్షంలో పలువురు భట్టికి అందజేశారు.

## విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి : ఏఓ



**కూసుమంచి, మే 17, మహా:** కూసుమంచి మండలంలోని జజ్జులరావుపేట, చౌటుపల్లి గ్రామాల్లో రైతు గుర్తింపు కార్డు కొరకు నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత రసీదును , విత్తన సంచిని పంట కలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమతి లేకుండా విత్తనాలు అమ్ముతున్నట్లు గమనిస్తే, ఎట్టి పరిస్థితులను అటువంటి వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయరాదని వెంటనే వ్యవసాయ శాఖ లేదా పోలీసు వారికి సమాచారం అందించాలని తెలియజేశారు. వేసవి లోతు దుక్కుల ప్రాముఖ్యత, భూసార పరీక్షల ఆవశ్యకత, జీవన ఎరువులు, సేంద్రీయ ఎరువుల ప్రాముఖ్యత, పామాయిల్ సాగు వల్ల ఉపయోగాలు మరియు సబ్సిడీ విధానం, పచ్చి రొట్ట ఎరువుల ఉపయోగాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నవీన్, సౌమ్య మరియు రైతులు పాల్గొన్నారు

## మతోన్మాద ఉగ్రవాద చర్యలు ఖండించాల్సిందే

**కారేపల్లి, మహా:** మతోన్మాద ఉగ్రవాద చర్యలను యావత్ దేశం ఖండించాల్సిందని యుద్ధంలో మరణించిన సైనికుల మరణాలతో రాజకీయాలు అవసరమా అని కేంద్ర ప్రభుత్వాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత్ రావు విమర్శించారు కారేపల్లి క్రాస్ రోడ్ లో జరిగిన కారేపల్లి మండల కౌన్సిల్ సమావేశం పార్టీ సీనియర్ నాయకులు పాపినేని సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ.....ఉగ్రవాద చర్యలను అందరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు.సామ్రాజ్యవాదులు కనుసైగల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వం కీలుబొమ్మగా మారిందన్నారు. ట్రంప్ చెప్పుకోవడం దారుణమైన చర్య అన్నారు. ఉగ్రవాద చర్యలను మతం పేరుతో రుద్దటం దారుణమైన చర్య అన్నారు.దేశంలో ఉన్న ప్రధాన సమస్యలను పక్కదారి పట్టించేందుకు ఇటువంటి చర్యలు పాల్పడుతున్నారన్నారు.రైతాంగం కార్మిక వర్గం అనేక ఇబ్బందులకు గురవుతుందన్నారు దేశంలో నాలుగు లేబర్ కోడ్ తీసుకొని వచ్చి కార్మికుల హక్కులను విచ్ఛిన్నం చేస్తున్నారు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థల దోచి పెట్టుకోవడానికి 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తున్నారన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ... ధరణి లో ఉన్న లోపాలు భూభారతతో తీర్చవలసిన అవసరం ఉందన్నారు.అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఉన్నారు. అన్ని గ్రామాలలో శాఖ మహాసభలు పూర్తిచేసుకుని మండల మహాసభ నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజవర్గ ఇంచార్జ్ ఎర్రబాబు జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ జిల్లా సమితి సభ్యులు ఉంగరాలు సుధాకర్ చెన్నై శెట్టి భూషయ్య పుచ్చకాయల శ్రీను అనంతరామయ్య వీరు నాయక్ వడ్డే వెంకటయ్య బట్టు సంగయ్య భాగం వెంకన్న తదితరులు పాల్గొన్నారు....

